# 'కండ్ల ముందు అభివృద్ధి, ఇంటింటా సంక్షేమం'

- సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ సమగ్రాభివృద్ధి
- బీఆర్ఎస్ మూడో సారి అధికారంలోకి రావడం ఖాయం
- స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి



కారేగాంలో సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

కోటగిరి, నవంబర్ 25 : కాంగ్రెస్సోళ్ల మాటలు నమ్మిమోసపోవద్దని బీఆర్ఎస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. పొతంగల్ మండలంలోని కారేగాం, సుంకిని, శేషాద్రిఫారం, హెగ్డోలి, పొతంగల్, కల్లూర్, జల్లాపల్లిఫారంలో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా ఈ నెల 30న జరిగే పోలింగ్ నాడు ప్రతి ఒక్కరూ ఆలోచించి కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. మళ్లీ మూడో సారి సీఎం కేసీఆర్ ప్రభుత్వం రావడం ఖాయమని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. కండ్ల ముందు అభివృద్ధి, ఇంటింటా సంక్షేమ ఫలాలు అందుతున్న తరుణంలో సీఎం కేసీఆర్‌కు ప్రజలు అండగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో పంటలకు పుష్కలంగా సాగునీరు అందుతున్నదని బంగా రు పంటలు పండుతున్నాయని తెలిపారు. మూడు గంటల కరెంట్ ఇస్తామని చెబుతున్న కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట మునగడం ఖాయమన్నారు. కేసీఆర్ వచ్చాక బాన్సువాడ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఎన్నికల సమయంలో గ్రామాల్లోకి వచ్చి ప్రతిపక్ష నాయకులు చేసే అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దన్నారు. అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన తనను ఆశీర్వదించి, కారు గుర్తుకు ఓటు వేసి భార్టీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మేమంతా పోచారం వెంటే ఉంటాం..



ఏకగ్రీవ తీర్మానం అందజేస్తున్న రుద్రూర్ ఖురేషి కులస్తులు

రుద్రూర్, నవంబర్ 25 : రుద్రూర్ మండల కేంద్రంలోని ఖురేషి బ్రదర్స్ కులస్తులు తామంతా పోచారం శ్రీనివాసరెడ్డి వెంటే ఉంటామని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డికి ఏకగ్రీవ తీర్మానం పత్రాలను శనివారం అందజేశారు. మండల కేంద్రంలోని శశిరేఖ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 150 కుటుంబాలకు సంబంధించిన సుమారు 450 మంది పోచారానికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం అందజేశారు. ఈ సందర్భంగా పోచారం సురేందర్‌రెడ్డి మాట్లాడ తూ.. నియోజకవర్గంలో పోచారం చేసిన అభివృద్ధిని చూసి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మద్దతు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. జడ్పీటీసీ నారోజి గంగారాం, వైస్ ఎంపీపీ సాయిలు, రైతుబంధు సమితి మండల కన్వీనర్ సంగయ్య, పార్టీ మండల అధ్యక్షుడు పత్తి లక్ష్మన్, కార్యదర్శి బాలరాజు, పార్టీ గ్రామ అధ్యక్షుడు గంగారాం, విండో మాజీ చైర్మన్ పత్తి రాము, విండో చైర్మన్ సంజీవ్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఆసియాకౌసర్, నర్సయ్య, అహ్మద్ హుస్సేన్, ఇమ్రాన్, కలీంకురేషి, ఇర్ఫాన్, సుభాని తదితరులు ఉన్నారు.



రుద్రూర్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి



బొమ్మన్‌దేవ్‌పల్లిలో ప్రచారం చేస్తున్న స్పీకర్ కోడలు సోనిరెడ్డి



చందూర్‌లో ప్రచారం చేస్తున్న పోచారం తనయుడు పోచారం రవీందర్ రెడ్డి

# పోచారాన్ని భారీ మెజార్టీతో గెలిపించాలి

- ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు
- నాయకులు, కార్యకర్తల ఇంటింటి ప్రచారం



బాన్సువాడ పట్టణంలో నిర్వహించిన ప్రచారంలో భాగంగా ఓ హోటల్‌లో పూరీలు వేస్తున్న డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి



కోటగిరిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న స్పీకర్ కుమార్తె అరుణ

బాన్సువాడ రూరల్/బాన్సువాడ టౌన్, నస్రుల్లాబాద్/వర్ని/చందూర్, నవంబర్ 25 : బాన్సువాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటిం టికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాన్సువాడ పట్టణ, బాన్సువాడ రూరల్ మండలం, నస్రుల్లాబాద్, వర్ని, చందూర్, మోస్రా తదితర మండల కేంద్రాలతోపాటు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేస్తున్నారు. బాన్సువాడలో డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, నస్రుల్లాబాద్ మండలం బొమ్మన్‌దేవ్ పల్లి గ్రామంలో స్పీకర్ కోడలు సోనిరెడ్డి, కోటగిరిలో పోచారం కూతురు అరుణారెడ్డి, చందూర్‌లో పోచారం తనయుడు పోచారం రవీందర్‌రెడ్డి గడప గడపకూ తిరుగుతూ పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న చేరికలు

బాన్సువాడ టౌన్, నవంబర్ 25 : బాన్సువాడలోని స్పీకర్ పోచారం స్వగృహంలో బీర్కూర్ మండలానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 మంది యువకులు డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి సమక్షంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ లోకి చేరారు. వీరికి డీసీసీబీ చైర్మన్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీర్కూర్ మాజీ జడ్పీటీసీ ద్రోణవల్లి సతీశ్, ఎంపీపీ రఘు, వైస్ ఎంపీపీ కాశీరాం, యువజన విభాగం అధ్యక్షుడు శశికాంత్, బీర్కూర్ మండలం ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**జాకోర ముదిరాజ్‌ల ఏకగ్రీవ తీర్మానం**

వర్ని, నవంబరు 25 : వర్ని మండలం జాకోరా గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు బాన్సువాడ నియోజకవర్గ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డికి మద్దతుగా ఏకగ్రీవతీర్మానం చేశారు. ఎన్నికల్లో తమ కులానికి చెందిన వంద కుటుంబాలు కారు గుర్తుకు ఓటు వేసి పోచారం శ్రీనివాసరెడ్డిని గెలిపిస్తామని ఈ సందర్భంగా తీర్మానం చేసి పత్రాలను శనివారం బీఆర్ఎస్ నాయకులకు అందించారు.



బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి



జాకోరాలో ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని చూపుతున్న ముదిరాజ్‌లు